https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 8
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
గురువారం / అక్టోబర్ 13 / 2022
https://vijayamdaily.com





ఇంకెన్నాళ్లు..

## ఈ మౌన దీక్ష..?

- 23 రోజులుగా అందరూ మౌనమే
- ఆశతో ఎదురుచూపులు తప్ప చర్యలు శూన్యం

కల్లూరు అక్టోబర్ 12: ప్రేమ ఎంత మధురమో.... ప్రియుడు అంతకరనమైన ఘటన. ప్రేమ కోసం రెండు సంవత్సరాలు ప్రాకులాట,

- మిగతా 3లో





- పంచాయతీ పర్మిషన్ లేకుండానే బహుళ అంతస్తు నిర్మాణం
- నిర్మాణం పూర్తి దశ లో బినామీల పేరుతో అనుమతులు కోరుతు వినతి పత్రం ..?
- గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్న గిరిజనేతరులు..!
- బినామీల పేరుతో బహుళ అంతస్తుల యథేచ్ఛ గా నిర్మాణం..!
- ఇంటి పన్ను లేకుండానే కరెంట్ మీటర్ ఇచ్చిన విద్యుత్ శాఖ అధికారులు.
- వివరణ అడిగిన విలేకరికి సరైన సమాధానం చెప్పకుండా "ఆర్టిఐ" వేసుకోండి అని ఉచిత సలహా ఇచ్చిన విద్యుత్ శాఖ ఏఈ

# ఏజన్సీలో... బినామీల దందా..?

**బూర్గంపహాడ్, అక్టోబర్ 12(విజయంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ రోజురోజుకూ బహుళ అంతస్తుల అక్రమ కట్టడాలు పెరుగుతున్నాయి. రాజకీయ పలుకుబడులను ఉపయోగిస్తూ కనీస అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల బడాబాబులు కొంతమంది బరితెగింపు నిర్మాణాలు చేపడుతున్నారు. గిరిజన చట్టమైన 1/70 పరిధిలో బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతి ఉండదు. అయినప్పటికీ కొంతమంది అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. గిరిజనేతరులు చట్ట వ్యతిరేకంగా బహుళ అంతస్తులకు అధికారులు నోటీసులు ఇచ్చినా ఆగని నిర్మాణ పనులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పంచాయతీ పరిధిలో అనుమతులు లేని బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపట్టారు. అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా నిర్మాణ పనులు ఆగలేదు. గ్రామ పంచాయతీ అధికారులు తక్షణమే భావన నిర్మాణ పనులను ఆపాలని రెండు దపాలు నోటీసులను జారీ చేసినప్పటికీ పంచాయతీ అధికారుల ఆదేశాలను సవాల్ చేస్తూ నోటీసులకు మమ్ములను ఏం చేస్తాయి అంటూ బహుళ అంతస్తుల నిర్మాణాన్ని పూర్తి చేసే దశకు తీసుకువచ్చారు.

- మిగతా 2లో


విజయం
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
నిబంధనలు మాకు వర్తించవు..!

> "ధనబలం, రాజకీయ బలం" మెండుగా ఉంటే ఎలాంటి చట్టాలనైన తమ చుట్టాలుగా మార్చి అధికారులను సైతం తమ కన్నుసన్నలతో ఆడిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా ఏదైనా చేయొచ్చు అనడానికి ఒక ఉదాహరణగా నిలుస్తుంది సారపాక లోని లారీయార్డ్ పక్కన నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణం....



గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలకు

## ఏర్పాట్లు పూర్తి..

- సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు
- ఎలాంటి పొరపాటు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు
- ఖమ్మం జిల్లాలో 58 పరీక్ష కేంద్రాలు, 17,366 మంది విద్యార్థులు
- విలేకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 12(విజయంన్యూస్):** ఈ నెల16న నిర్వహించు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా

- మిగతా 3లో



ఆసరాపింఛన్ల పత్రాలిచ్చారు..

## పైసలెప్పుడిస్తరు..!?

- పింఛన్ కోసం వేలాది మంది ఎదురుచూస్తున్నరు
- చేతగానోళ్లు పత్రాలేందుకిచ్చింద్రు
- మాయమాటలతో ఎన్నాళ్లు ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తరు
- డబుల్ బెడ్ రూమ్ అన్నరు సున్నం పెట్టింద్రు
- ఖాళీ స్థలం ఉంటే చాలు రూ.6 లక్షలిస్తమన్నరు అడ్రస్సేలేరు
- కరెంట్ బిల్లు మోత..నీళ్ల గోస..డ్రైనేజీల అవస్థ
- ఎన్నాళ్లు మా ప్రజలకు ఈ అవస్థలు
- మురికివాడగా 6వ డివిజన్
- భారత్ జోడో యాత్రలో సర్కార్ పై ఫైర్ అయిన కాంగ్రెస్ నేత ఎండీ జావిద్
- మూడవ రోజు 6వ డివిజన్‌లో ముమ్మరంగా కొనసాగిన పాదయాత్ర
- ఘనస్వాగతం పలికిన ప్రజలు, కాంగ్రెస్ నాయకులు

➤ వివరాలు 03లో..

# పీసీసీ మెంబర్లు వీరే..?

- నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున ఎంపిక
- ఈనెల 17న హైదరాబాద్ లోని గాంధీభవన్ లో ఓటేయ్యనున్న పీసీసీ మెంబర్లు
- కాంగ్రెస్ కార్యకర్తల అనుమానాలకు ఫుల్ స్టాఫ్ పెట్టిన ఏఐసీసీ



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 12(విజయంన్యూస్):** పీసీసీ మెంబర్ల ఎంపిక పూర్తైయ్యింది.. నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున నియమిస్తూ ఏఐసీసీ ఆదేశాలతో పీసీసీ నియమించినట్లు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్ష ఎన్నిక సమయం అసన్నమవుతున్న తరుణంలో పీసీసీ మెంబర్ల ఎంపిక కావాల్సి ఉండగా ఆ మెంబర్ల ఎంపిక విషయంలో కొంత తర్జనభర్జన జరిగింది.. రాష్ట్ర వ్యాప్తంగా ఇష్టానుసారంగా పీసీసీ మెంబర్ల నియామకం జరిగింది. నాయకులు తమకు ఇష్టమొచ్చినట్లుగా మెంబర్లను నియమించుకున్నారు. దీంతో నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున మాత్రమే పీసీసీ మెంబర్లు ఉండాల్సి ఉండగా ఇటీవలే

- మిగతా 2లో



# పీసీసీ మెంబర్లు వీరే..?

(మొదటి పేజీ తరువాయి)

పదుల సంఖ్యలో పీసీసీ మెంబర్ల పేర్లు బయటకు వచ్చాయి. కొంత మందిని గాంధీభవన్ నుంచి ప్రకటించగా, కొంతమంది తమకు తాము వారికి ఇష్టమైన నేత చెప్పగానే ప్రకటించుకున్న పరిస్థితి ఉంది. గాంధీ భవన్ నుంచి జరిగిన తప్పిదమా..? లేదంటే వారి అనుకూలంగా ఉండే నాయకులు చేసిన పోరపాట..? ఏమో తెలియదు కానీ.. పీసీసీ మెంబర్ల నియామకం విషయంలో



నాయకుల ఇష్టానుసారమైందనే ఆరోపణలు వినిపించాయి. నియోజకవర్గానికి ఐదారుగురు చొప్పున ప్రకటించుకున్నారు. దీంతో పార్టీ శ్రేణుల్లో గందరగోళం నెలకొంది. సామాన్య నియోజకవర్గ స్థాయి నాయకులు కూడా పీసీసీ మెంబర్ గా ప్రకటించుకున్న పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా రావడం, ఈ విషయంపై తప్పుడుప్రచారం జరగడం, ఆరోపణలు రావడంతో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఏఐసీసీకి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఏఐసీసీ కార్యదర్శి కే.సీ వేణుగోపాల్ నూతన లిస్ట్ ను ఆమోదించినట్లు తెలుస్తోంది.

### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 20మంది పీసీసీ మెంబర్ల నియామకం..?

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 10 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, అందులో నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున పీసీసీ మెంబర్లను నియమిస్తూ పీసీసీ నిర్ణయం తీసుకుంది. పాలేరు నియోజకవర్గం నుంచి రాయల నాగేశ్వరరావు, రేణుక చౌదరి, ఖమ్మం నియోజకవర్గం నుంచి ఎండీ.జావిద్, పుచ్చకాయల వీరభద్రం, వైరా నియోజకవర్గం నుంచి మాలోతు రాందాసు నాయక్, వడ్డె నారాయణరావు, మధిర నియోజకవర్గం నుంచి భట్టి విక్రమార్క, శీలం ప్రతాఫ్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గం నుంచి సంబాని చంద్రశేఖర్, బైరెడ్డి మనోహర్ రెడ్డి పేర్లను ఖారారు చేసినట్లు తెలుస్తోంది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి భద్రాచలం నల్లపు దుర్గాప్రసాద్, బుడిగం శ్రీనివాస్, కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోట్ల నాగేశ్వరరావు, జేబి.శౌరి, అశ్వరరావుపేట నుంచి యడవల్లి క్రిష్ణ, సున్నం నాగమణి, పినపాక నియోజకవర్గం నుంచి చందాసంతోష్, తాళ్లూరి చక్రవర్తి పేర్లను దాదాపుగా ఖరారు చేసినట్లు సమాచారం. అయితే ఖమ్మం, భద్రాద్రకొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా ఉన్న భద్రాచలం ఎమ్మెల్యే పోదేం వీరయ్య, పువ్వాళ్ల దుర్గప్రసాద్ లు మొదటిగా ఎంపిక చేసినప్పటికి కాంగ్రెస్ పార్టీలో రెండు పదవులను తొలగిస్తు నిర్ణయం తీసుకోవడంతో వారికి అవకాశం కల్పించలేదు.

### ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల్లో వీరికే ఓటు హక్కు

ఏఐసీసీ అధ్యక్ష స్థానం కోసం ఎన్నికలు జరుగుతుండగా, ఈనెల 17న దేశవ్యాప్తంగా పోలింగ్ జరగనుంది. ఏఐసీసీ అధ్యక్ష రేసులో గాంధీయేతర కుటుంబంకు అవకాశం ఇవ్వడంతో శశిథరూర్, మల్లిఖార్జున్ ఖర్గే పోటీ చేస్తుండగా, వారు ఇప్పటికే హైదరాబాద్ వచ్చి ప్రచారం చేసి వెళ్లిపోయారు. అయితే ఈనెల 17న జరిగే పోలింగ్ కు ప్రస్తుతం ఎంపికైన పీసీసీ మెంబర్లకు, జిల్లా పార్టీ అధ్యక్షులకు మాత్రమే ఓటు వేసే హక్కు ఉంది. వారికి మాత్రమే గుర్తింపు కార్డులను పీసీసీ అందించనుంది.

### భట్టి దే పైచెయ్యి

పీసీసీ మెంబర్ల నియామకం విషయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి నాయకుల ఎంపిక విషయంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాటే చెల్లుబాటు అయినట్లుగా కనిపిస్తోంది. ఉమ్మడి పది నియోజకవర్గాల్లో ఎంపికైన వారందరు 70శాతం మెంబర్లు కూడా సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో కలిసి పయనం చేసేవారే కావడం గమనర్హం. మాజీ కేంద్రమంత్రి రేణుకచౌదరి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మనోహర్ రెడ్డి, యడవల్లి క్రిష్ణ మినహా అందరు భట్టి విక్రమార్క అనుచరులేనని తెలుస్తోంది. అయితే ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేకపోయినప్పటికి, ఇటీవలే ఖర్గే ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు పైన పేర్కోన్న పేర్లు కల్గిన నాయకులు మాత్రమే హాజరైయ్యారు.

# ఏజెన్సీలో బినామీల దందా..?

(మొదటి పేజీ తరువాయి)

ఏది ఏమైనా అధికారులను సవాల్ చేస్తూ నిర్మాణాన్ని పూర్తి దశకు తీసుకురాగలిగిన ఆ పెద్ద మనుషులకు ధన బలం రాజకీయ మెండుగా ఉండటం వల్ల ఇష్టారాజ్యంగా బహుళ అంతస్తుల నిర్మాణం నిరాటంకంగా సాగుతున్నదని ప్రచారం... ఈమధ్య కాలంలో వ్యాపారాలు గణనీయంగా పెరగడంతో వ్యాపార సముదాయాలు ఊహించని రీతిలో విస్తరించాయి. భద్రాచలం నుండి ఖమ్మం, హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారి కావడం మరొకవైపు ఐ టి సి పరిశ్రమ ఉండడం వలన మండలంలో ఉన్న భూములలో అనుమతులు లేని బహుళ అంతస్తుల నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలిసాయి. ఈ నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి అని తెలిసినా ధన బలం రాజకీయ అండదండలు ఉన్న కొంతమంది బరితెగించిన, బడాబాబులు బహుళ అంతస్తుల నిర్మాణాలను చేపట్టి కళ్ళముందే పూర్తి చేస్తున్నారు. దాన్ని ఆపాల్సిన అధికారులు వారికి వత్తాసు పలుకుతూ పనులు కానిచ్చేలా చేస్తున్నారు అనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

### బినామీ పేరుతో అనుమతులకు వినతి పత్రం ఇచ్చిన బడా బాబు..?

బహుళ అంతస్తుల నిర్మాణంపై "నిబంధనలు మాకు వర్తించవు "అనే శీర్షికతో "విజయం" పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన పంచాయతీ ఈవో మహేష్ నోటీసులు జారీ చేయగా బిల్డింగ్ నిర్మాణం చేపట్టిన సదరు వ్యక్తి ఎస్టి పేరుతో దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఈ బిల్డింగ్ నిజంగా ఎస్టీ పేరు మీద ఉందా..? లేక బడా బాబు ఏజెన్సీ చట్టాలను తప్పు దోవ పట్టించి చట్టాన్ని వాడుకోవడానికి ఎస్టీ ని బినామీగా పెట్టి అనుమతి పత్రం పొందాలనుకుంటున్నాడా..? అధికారులు పారదర్శకంగా విచారణ చేపట్టి నిజా నిజాలు తెలుస్తారా..? వేచి చూడాలని పలువురు గిరిజనలు గుసగుసలాడుకుంటున్నారు.

### నామ్ కే వాస్తు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న సారపాక పంచాయతీ అధికారులు:

ఏజెన్సీ ప్రాంతంలో బహుళ అంతస్తుల నిర్మాణం కోసం పంచాయతీ పర్మిషన్ తీసుకొని నిర్మాణలు చేపట్టాలి. కానీ ఇక్కడ బడా బాబులు ఏలాంటి పర్మిషన్ లేకుండానే బహుళ అంతస్తుల నిర్మాణం చేసి గిరిజన చట్టాలకు కాలరాస్తున్నారు. సారపాక లారీ యార్డ్ పక్కన



ఎలాంటి పంచాయతీ పర్మిషన్ లేకుండా నె బహుళ అంతస్తు నిర్మాణం చేస్తున్నారు. ఈ విషయంపై సారపాక ఈవో మహేష్ ను విజయం రిపోర్ట్ వివరణ కోరగా తాము ఇప్పటివరకు ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని మేము భవన నిర్మాణ దశలోనే నోటీసులు ఇచ్చామని,కానీ వారు ఎలాంటి సమాధానం చెప్పకుండానే నిర్మాణం చేశారని సమాధానం ఇచ్చారు. అయితే నామ్ కే వాస్తు నోటీసు ఇచ్చి చేతులు దులుపు కోవడంపై సర్వత్ర అనుమానాలు వ్యక్తం ఐతున్నాయి.

### నాకు తెలియదు సమాచారం కోసం "ఆర్టిఐ" వేసుకోండి

**- సారపాక విద్యుత్ శాఖ ఏఈ ఉపేందర్**

బహుళ అంతస్తుల నిర్మాణానికి విద్యుత్ శాఖ వారు కేటాయించిన కరెంటు మీటర్ ను ఎవరి పేరు మీద ఉందని వేలేఖరు సారపాక విద్యుత్ శాఖ ఏఈ నీ వివరణ కోరగా నాకు తెలియదు అని నిర్లక్ష్య సమాధానం చెప్పడమే కాకుండా విలేకరులతో దురుసుగా మాట్లాడుతూ " ఆర్టిఐ" వేసుకోండి సమాచారం తెలుస్తుంది అని సదరు సారపాక విద్యుత్ శాఖ అధికారి విలేకర్ కు సమాధానం చెప్పడంపై సర్వత్తర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### అనుమతి లేని నిర్మాణానికి "నాట్ ఫర్ రిసేల్ " సిమెంటు వాడకం:

ఏజెన్సీలో బహుళ అంతస్తులు నిర్మాణానికే అనుమతులు లేవు అనుకుంటే అ బహుళ అంతస్తులు నిర్మాణానికి సైతం ప్రభుత్వ పనులకు మాత్రమే ఉపయోగించే "నాట్ ఫర్ రీసేల్" సిమెంట్‌ను వాడుతూ చట్టాలను పూర్తిగా తన చుట్టాలుగా మార్చేస్తున్నారు. ఈ విషయంపై పలమార్లు పత్రికలలో ప్రచురించిన సంబంధిత అధికారులు స్పందించక పోవడంపై సామాన్యులు తమకే నా చట్టాలు బడా బాబులకు ఏముండవా అని అధికారులను ప్రశ్నిస్తున్నారు.



జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజుమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.
VijayamTV
విజయం టివి తెలుగు న్యూస్ చానల్

# గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి...

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ ప్రజ్ఞా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 16న నిర్వహించు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు భారీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గత కొద్ది నిమిషాల క్రితమే రాష్ట్రస్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సోమేస్ కుమార్ సమీక్ష నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 17,366 మంది అభ్యర్థులు



దరఖాస్తు చేసుకున్నారని, అందుకు గాను 58 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 16న ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. గ్రూప్ 1 పరీక్షలు సజావుగా నిర్వహించే దిశగా ఏర్పాట్లు చేశామని అన్నారు. పరీక్ష కేంద్రాలకు కలెక్టర్లను చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారులుగా, అదనపు కలెక్టర్ లను అదనపు కోఆర్డినేటింగ్ అధికారులుగా నియమించారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో సంబంధిత అభ్యర్థులకు సరిపడా అవసరమైన మేర వసతులు కల్పించాలని, ఫర్నిచర్, టాయిలెట్స్, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రంలోకి వచ్చే మహిళా, పురుష అభ్యర్థులను తనిఖీ చేయుటకు పోలీస్ శాఖ ద్వారా తగిన ఏర్పాట్లు చేశామని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజూ ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, ఇప్పటి వరకు హాల్ టికెట్‌లు డౌన్లోడ్ చేసుకోనని వారు వెంటనే డౌన్లోడ్ చేసుకోవాలని, బయో మెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 8.30 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, అభ్యర్థులు రెండు గంటల ముందుగా వచ్చే విధంగా చూసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 10.15 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని చైర్మన్ తెలిపారు.

అభ్యర్థులు తమ హాల్ టికెట్‌తో పాటు ఏదేని ఫోటో గుర్తింపు కార్డు, బ్లూ బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని ఆయన తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రశ్నపత్రాల తరలింపు పోలీసుల పర్యవేక్షణలో జరగాలని, ప్రతి అంశం సీసీ కెమెరాలో రికార్డు అయ్యే విధంగా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలకు ఇంచార్జ్ లను నియమించామని, జిల్లా అధికారులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల అవసరాల మేరకు అదనపు బస్సులు ఆ రోడ్డులలో నడిపే విధంగా ఆర్టీసి అధికారులతో సమన్వయం చేసుకున్నామని ఆయన ప్రకటించారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పత్రాల తరలింపు సమయంలో పోలీస్ బందోబస్తు ఉంటుందని, ప్రశ్న పత్రాల, ఓఎంఆర్ షిట్‌లో భద్రతకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేశామని అన్నారు.

అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. జి ల్లాలో 17366 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాయనున్నట్లు, 58 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. సి.సి. కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించినట్లు ఆయన తెలిపారు. పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం తో పాటు, ప్రతి పరీక్షా కేంద్రంలో మహిళా పోలీస్ సిబ్బందిని ఉండే విధంగా ఏర్పాట్లు చేశామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు డిసిపి ఎస్.సి. బోస్, డిఆర్వో శిరీష, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఏసీపీ రమేష్, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లు.. ఈ మౌన దీక్ష..?

(మొదటి పేజీ తరువాయి)

అంగీకరించడంతో ఐదు సంవత్సరాల ప్రేమాయణం, సుదీర్ఘమైన ఏడు సంవత్సరాల సహవాసం. కట్ చేస్తే 23 రోజులుగా మౌన దీక్ష. ప్రేమ కోసం పరితపిస్తున్న ప్రేయసి, అనుమానంతో అపహస్యంగా మాట్లాడుతున్న ప్రేమికుడు, చలించని అధికార యంత్రాంగం. చక్కబెట్టే ప్రయత్నంలో గ్రామస్తులు, కూతురు జీవితం అబాసు పాలవుతుందని కంటతడి పెడుతున్న తల్లిదండ్రులు. ప్రాణ త్యాగానికైనా సిద్ధమే. ఎట్టి పరిస్థితుల్లో దీక్ష విడనాడేది లేదు. మండలంలో మర్లపాడు గ్రామ పంచాయతీలో జరుగుతున్న తంతు. న్యాయం కోసం పోరాడుతున్న మహిళకు అండగా నిలబడేది ఎవరు? ఏడు సంవత్సరాల సుదీర్ఘ ప్రేమ, సహవాసాలను అనుమానం పేరుతో కఠినంగా ప్రవర్తించే ప్రేమికుడు తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇరు వర్గాల తల్లిదండ్రులకు తెలియనంత కాలం సాఫీగా సాగిన ప్రేమ ,తల్లిదండ్రులకు తెలిసేసరికి చేదైందా?.మొదట్లో ప్రేయసి తరుపున మాట్లాడిన ప్రేమికుడు అకస్మాత్తుగా నిరాకరించడానికి కారణమేంటి? మోదుగు హరికృష్ణ తల్లిదండ్రులు తమ కుమారుడు ప్రేమ వివాహానికి మొదట్లో నిరాకరించారని, గ్రామస్తులు చొరవతో సంవత్సరం గడువుతో పెళ్లికి కూడా అంగీకరించారని గ్రామస్తులు తెలిపారు.అప్పట్లో మోదుగు హరికృష్ణ, మాడుగుల స్వప్నను పెళ్ళి చేసుకోవడానికి సుముఖంగానే ఉన్నాడని తెలిపారు.తర్వాత ఏమైదో ఏమో కానీ నిరాకరించడం మొదలు పెట్టాడని తెలిపారు. పేదరికమే అడ్డంకంగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు తెలిపిన సమాచారం. దీనికి వ్యూహరచనగా అనుమానం అనే తెగులును వెలుగులోకి తీసుకొచ్చారని అంటున్నారు. ఇదే విషయం పోలీస్ ఠాణా కు చేరిందని, తన తప్పులు నిరూపించమని స్వప్న ప్రశ్నించగా హరికృష్ణ మౌనం వహించాడని గ్రామ పెద్దలు తెలిపారు. ఇంత కఠినంగా వ్యవహరించడంలో ఆంతర్యమేంటి? తల్లిదండ్రులు అంగీకరించడం లేదనా? లేక ఆర్థిక స్తోమతలే కారణమా? అనవసరమైన నిందలు వేస్తూ తనను అవమానించడమే కాక తన జీవితానికి చెరగని ముద్ర వేసి నా ప్రేమను అపహిస్తున్నాడని కంటతడి పెడుతుంది. 23రోజులు కాదు ప్రాణం పోయేంత వరకే, నాకు న్యాయం జరిగేంతవరకు దీక్ష విడనాడేది లేదని స్పష్టం చేసింది. 23 రోజులుగా కొనసాగుతున్న మౌనదీక్షకు అధికారులు, మహిళా సంఘాలు మద్దతుగా నిలబడి ఆమెకు న్యాయం చేయాలని గ్రామస్తులు, మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఏది ఏమైనా మాడుగుల స్వప్నకు న్యాయం జరగాలని ఆశిద్దాం.

## ఆసరా పింఛన్ల పత్రాలిచ్చారు..

# పైసలేప్పుడిస్తరు..!?









**ఖమ్మం, అక్టోబర్ 11(విజయంన్యూస్):** 57 ఏండ్లకే పింఛన్ ఇస్తున్నమని గొప్పలు చెప్పింండ్రు.. మంజూరు పత్రాలిచ్చింండ్రు.. హాడాహుడి హంగామా చేసింండ్రూ..అంతా మేమే చేస్తున్నమని గొప్పలు చెప్పిండి.. అంతా బాగానే ఉంది కానీ పత్రాలిచ్చిన పేదలకు లబ్దిదారులకు పైసలేందుకు ఇవ్వడం లేదో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సీఎం కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని పీసీసీ మెంబర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్ ప్రశ్నించారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర కు సంఘీభావంగా ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో జింకలతండా నుంచి ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జావిద్ ఆధ్వర్యంలో ప్రారంభించిన భారత్ జోడో గ్రామయాత్ర కార్యక్రమం మూడవ రోజు కొనసాగింది. ఖమ్మం నగరంలోని 6వ డివిజన్ లో ఈ యాత్ర కొనసాగింది. ఈ గ్రామ యాత్రను ఖమ్మం జిల్లా మహిళలు అడుగడుగున హారతులిస్తూ స్వాగతం పలికారు. గ్రామ యాత్ర అడుగడుగున నీరాజనాల పలుకుతుండగా, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలను బీజేపీ నేతల భారీ నుంచి రక్షించేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేపట్టారని, ఆ యాత్రకు సంఘీభావంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుమారు 150 రోజుల పాటు భారత్ జోడో గ్రామయాత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం కేసీఆర్ గడచిన ఎనిమిదేళ్లలో ఎన్నో అనేక హామీలు ఇచ్చారని ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. 57 ఏళ్లకే పింఛన్ అంటూ గొప్పలు చెప్పిన సీఎం కేసీఆర్ మంజూరు పత్రాలను హడావుడి చేసి అంగు ఆర్భాటాలు చేసి లబ్ధిదారులకు అందించిన ప్రభుత్వం కానీ నేటి వరకు కొత్త పింఛన్దారులకు ఒక రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. లక్షలాదిమంది పింఛన్దారులు పింఛన్ పైసల కోసం ఎదురుచూస్తున్నారని, పింఛన్ ఇవ్వలేని ప్రభుత్వం ఎందుకు జబ్బలు చరుసుకుకోవాలని దుయ్యబట్టారు. పింఛన్ దారులందరికి వెంటనే పైసలు ఇవ్వకపోతే కాంగ్రెస్ లబ్ధిదారులకు అండగా నిలబడతామన్నారు.

### 6వ డివిజనలో అన్ని సమస్యలే

ఖమ్మం నగరంలో ఆరో డివిజన్ సమస్యలు వలయంలో కొట్టుమిట్టాడు తుందని, ఎక్కడ చూసినా డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, వీధులలో, ఖాళీ స్థలాలు మురుగునీరు చెరువులు తలపిస్తున్నాయని కాంగ్రెస్ నేత ఎండి జావిద్ ఆరోపించారు. దోమల ఉధృతి అధికమై, విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదనా వ్యక్తం చేశారు. ఖమ్మం నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్రమంత్రి పువ్వాడ ఆరవ డివిజన్లో పర్యటించాలని, అక్కడ ప్రజలే అభివృద్ధి అంటే ఏంటో చెప్పి చూపిస్తారని తెలిపారు. ఆ డివిజన్లో పర్యటిస్తుంటే ప్రజలందరూ ఎదురుగా వచ్చి సమస్యలను చెప్పుకుంటున్నారని, ఆ సమస్యల పరిష్కారం చేయలేని కార్పొరేటర్లు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆరో డివిజన్ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అధికారం వచ్చిన వెంటనే ఆరో డివిజన్లోని సమస్యలని పరిష్కరిస్తామని హామీని ఇచ్చారు అడుగడుగున నీరాజనం ఖమ్మం నగరంలోని ఆరే డివిజన్లో భారత్ జూడో గ్రామయాత్ర చేపట్టిన కాంగ్రెస్ నేతలకు డివిజన్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు హారతులు ఇస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మల్లీదు వెంకటేశ్వర్లు,లకావత్ సైదులు, పల్లెబోయిన భారతి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్, కిలారు రమణ, ఖమ్మం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దామ స్వరూప, ఖమ్మం జిల్లా మహిళా సెక్రెటరీ ఏలూరి రజిని, కావ్య,లాల్ బి, రవి, కరుణాకర్ రెడ్డి, శంకర్ నాయక్, రఘునాథపాలెం మండలం సీనియర్ నాయకులు భూక్య బాలాజీ, కొంటిముక్కల నాగేశ్వరావు, బాతుల సుధాకర్, కోటపాడు సర్పంచ్ రాయల మోహన్ రావు, ఖమ్మం నగరం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్, గౌస్, ఏదో డివిజన్ అధ్యక్షులు పార్వతి శ్రీనివాస్, ఉపేందర్, మావిడాల పుల్లయ్య, కనక రత్నం, ఐదవ డివిజన్ అధ్యక్షులు ముఖ్య రమేష్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దామ స్వరూప, దివ్య, ఖమ్మం జిల్లా కార్యదర్శి ఏలూరి రజిని,హరిసింగ్, కిలారు రమణ యశ్వంత్ గౌస్ తాజ్ పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

- పరీక్ష సెంటర్లకు కేటాయించిన అధికారులకు విధులపై సమీక్ష సమావేశంలో కలెక్టర్

**ఖమ్మం-విజయంన్యూస్:** ఈ నెల 16న నిర్వహించనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలపై అధికారులు వారి వారి విధుల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి, ఎక్కడా ఏ చిన్న పొరపాటు లేకుండా సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం జెడ్పి సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్, అసిస్టెంట్ లెజన్ అధికారులకు కలెక్టర్ పరీక్షల నిర్వహణ పై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరీక్షా ప్రక్రియపై ఇచ్చిన ఆదేశాలు, సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఇదివరకే ఎన్నో పరీక్షలు నిర్వహించిన అనుభవం ఉన్న ప్రతీ పరీక్షను మొదటి పరీక్షగా భావించి, ఎప్పటికప్పుడు నియమ నిబంధనలు, మార్గదర్శకాలను అవగతం చేసుకొని సజావుగా జరిగేలా చూడాలన్నారు. బయోమెట్రిక్ కొరకు పరీక్షా కేంద్రంలో ప్రదేశాన్ని నిర్ణయించాలన్నారు. గోడ గడియారాలకు అనుమతి లేదని, ప్రతి అర గంటకు ఒక బెల్లు చొప్పున కొట్టాలన్నారు. ఇన్విజిలేటర్లు, ఫ్రెస్కింగ్ బాధ్యులు, టాయిలెట్/త్రాగునీటి బాధ్యుల జాబితా సమర్పించాలన్నారు. మెటల్ డిటెక్టర్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఉ.6.30 గంటల వరకు అధికారులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. సిసి కెమెరాలు పరీక్షా గదులు, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో ఏర్పాటుచేయాలని, అన్ని సిసి కెమెరాలు



పనిచేయు స్థితిలో ఉండేట్లు చూసుకోవాలని ఆయన తెలిపారు. టాయిలెట్ సైన్ బోర్డులు, పరీక్షా కేంద్రం లే అవుట్ మ్యాపులు ప్రదర్శించాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, లైజన్ ఆఫీసర్ల సమక్షంలో ట్రంక్ పెట్టె తెరవాలని, పరీక్షా గదిలో అభ్యర్థుల సమక్షంలో ప్రశ్న పత్రాలు తెరవాలని ఆయన తెలిపారు. పరీక్షా సమయం పూర్తి మ. 1.00 వరకు అభ్యర్థులు ఎవ్వరినీ బయటకు వెళ్లుటకు అనుమతించవద్దని ఆయన అన్నారు. ఏ దశలో తప్పిదాలకు తావులేకుండా విజయవంతంగా పరీక్ష చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, డిఆర్వో శిరీష, జెడ్పి సిఇఓ అప్పారావు, లైజన్, అసిస్టెంట్ లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను సందర్శించిన సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క



**బోనకల్ అక్టోబర్ 12 (విజయంన్యూస్):** మండల కేంద్రంలో గల (ఎంజేపీ) మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ పాఠశాలను మధిర శాసనసభ్యులు,సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క బుధవారం



ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా పాఠశాల యొక్క విద్యార్థుల సంఖ్య గతంలో విద్యార్థులు పదవ తరగతిలో చూపిన ప్రతిభ వివరాలను ప్రిన్సిపాల్ ద్వారా అడిగి తెలుసుకున్నారు అనంతరం వంటగదిని , మధ్యాహ్న భోజనాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు.పాఠశాలలో గల వసతులను విద్యార్థులను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ అంజలి పాఠశాలకు గదుల కొరత ఉండటంతో విద్యార్థులు ఒకే గదిని క్లాస్ రూమ్ గా తమ యొక్క సామాగ్రి పెట్టుకుని పెట్టెలను సైతం అక్కడే ఉంచుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలకు అదనపు గదుల అవసరం ఉందని భట్టి విక్రమార్క అదనపు గదుల మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకొవాలని ఆమె కోరారు. తక్షణమే స్పందిస్తూ మల్లు భట్టి



విక్రమార్క బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తో ఫోన్లో సంభాషించి గదుల సమస్య లేకుండా విద్యార్థులకు తగు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రావూరి రాధిక, ఎంపీడీవో బోడెపుడి వేణుమాధవ్, కళాశాల ప్రిన్సిపాల్ అంజలి, ఆర్ ఐ గూగుల్లోత్ లక్ష్మణ్, పిసిసి మేంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, వైస్ ఎంపీపీ గూగులోతు రమేష్, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, చొకట్లపాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, చిరునోముల సర్పంచ్ రవి,మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఉమ్మినేనీ రమేశ్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మర్పల్లి ప్రేమ్ కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ, మండల సీనియర్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు,బోనకల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య బద్రు నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెబ్రోలు వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంటింటికి సమాచార హక్కు చట్టం ప్రోగ్రాంలో పాల్గొన్న కె.వి.ఆర్

**కల్లూరు అక్టోబర్ 12 (విజయం న్యూస్):** ఖమ్మంలో జరిగిన ఇంటింటికీ ఆర్టిఐ(సరియైన సమాచార హక్కుచట్టం) ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చెన్నూరు కె.వి.ఆర్.ఆయన మాట్లాడుతూ... కల్లూరు మండలం చెన్నూర్ గ్రామంలో జరిగిన అక్రమ నిర్మాణాలు,ప్రజావ్యతిరేక కార్యక్రమాలు గురించి కార్యక్రమ నిర్వాహకు లకు తెలియ చేయటం జరిగింది.అలాగే వచ్చే నవంబర్ నెల పదో తారీకు నుంచి జరిగే ప్రజా చైతన్య యాత్రకు తన పూర్తి సహాయ, సహకారం అందిస్తామని నిర్వాహకులకు తెలియజేశారు.



# జిల్లా ప్రధానాసుపత్రిని పరిశీలించిన అదనపు కలెక్టర్

**ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్:** జిల్లా ప్రధాన ఆసుపత్రిని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంవో, డిఎస్వో, వైద్యాధికారులు విధుల్లో ఉన్నది లేనిదీ పరిశీలించారు. ఐసియులు అన్ని పరిశీలించి డిఎం విధుల్లో ఉన్నది లేనిదీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యూరో, సర్జికల్, ఆరోగ్యశ్రీ, మేల్ మెడికల్, సర్జికల్, ఫీమేల్ మెడికల్, సర్జికల్ వార్డులు తనిఖీ చేసి, రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. భోజన సదుపాయం అందరికి అందుతున్నది, లేనిది, మెనూ విషయమై అడిగి తెలుసుకున్నారు. పాయిజన్ కేసు వస్తే, వైద్యాధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పేదవారు వస్తారని, మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, వీటిని ప్రజలు వినియోగించుకొనేలా చూడాలని, ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు డా. వీణ, డా. నాగరాజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జానపదం మా ప్రాణపదం కరపత్రాన్ని ఆవిష్కరించిన ట్రాఫిక్ సీఐ అంజలి

**ఖమ్మం-విజయంన్యూస్:** ఖమ్మం ట్రాఫిక్ సీఐ అంజలి మేడం బండి కమలమ్మ మెమోరియల్ ట్రస్ట్ మొగిలి ఎంటర్టైన్మెంట్ మెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జానపదం మా ప్రాణపదం కరపత్రాన్ని నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. అక్టోబర్ 22 శనివారం సాయంకాలం ఆరు గంటలకు స్థానిక భక్తురామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న జానపదం మా ప్రాణపదం అను కార్యక్రమానికి రేలారే



రేలా ఫేమ్ శివ నాగులు, ప్రముఖ జానపద గాయని స్నేహ పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జానపద కలను, కళలు కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ట్రాఫిక్ సీఐ అంజలి అన్నారు. కళాకారులు, కళాభిమానులు, కళా పోషకులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ ప్రధాన కార్యదర్శి కృష్ణ కార్ డ్రైవింగ్ స్కూల్ అధినేత పాలకుర్తి కృష్ణ, గౌరవ సలహాదారులు ముత్తామాల ప్రసాద్, ప్రముఖ యాంకర్ కమెడియన్ మొగిలి గుణకర్ లు కోరారు.

# తెరాస అభ్యర్థి కూసుకుంట్ల విజయం ఖాయం

- మునుగోడు ఉప ఎన్నిక ప్రచార సభలో ఎమ్మెల్సీ తాతామధు జోస్యం
- వామపక్షాలతో కలిసి జయభేరి మోగించిన విధంగా జనసందోహం

**మునుగోడు:** మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాసా అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్సీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి జోస్యం చెప్పారు. బుధవారం మునుగోడు ఉప ఎన్నికలకు తెరాస పార్టీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని విజయాన్నికాంక్షిస్తూ వామపక్షాలతో కలిసి వారు కల్వకుంట్ల,కొంపల్లి గ్రామాల నందు పర్యటించారు. భారీ జన సందోహం తో కలిసి తెరాస అభ్యర్థి, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు తాతా మధు సూదన్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమలో కొంపల్లి ఎంపీటీసీ పరిధి ఇంచార్జి, ఎంఎల్ఏ భూపాల్ రెడ్డి, కొంపల్లి తెరాస గ్రామా శాఖా అధ్యక్షులు సురేందర్ బోయపర్తి,



కల్వకుంట్ల తెరాస గ్రామా శాఖా అధ్యక్షులు పరమేష్, ఇతర నాయకులు వేణు గోపాల్ రెడ్డి, పురుషోత్తం, యాదగిరి, నరసింహా, సైదులు, ఖమ్మం నుండి తెరాస పార్టీ ఇంచార్జి నాయకులు కూడా పాల్గొన్నారు.



## మునుగోడుకు తరలిన
# ఖమ్మం జిల్లా బీఎస్పీ శ్రేణులు

**కూసుమంచి-విజయంన్యూస్:** నల్గొండ జిల్లా మునుగోడు లో జరిగే ఉప ఎన్నికల నామినేషన్ కార్యక్రమానికి బీఎస్పీ ఖమ్మం జిల్లా నాయకులు,పాలేరు అసెంబ్లీ నాయకులు భారీగా తరలివెళ్లారు. మునుగోడు నుండి చండూరు వరకు భారీ కాన్వాయ్ తో డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తో అభ్యర్థి శంకరా చారి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు,జిల్లా ఇంచార్జులు పుల్లయ్య, కర్రి కృష్ణ మాట్లాడుతూ మునుగోడు లో అన్ని పార్టీలు అదిపత్యవర్గాలకే టిక్కెట్స్ ఇచ్చారని ఒక్క బీఎస్పీ మాత్రమే ఇచ్చిన మాట నిలబెట్టుకుని బీసీ అభ్యర్థి ఆందోజు శంకరా చారి గారికి టిక్కెట్ ఇచ్చిందని గుర్తు చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ లు అందరూ కలిసికట్టుగా కృషి చేసి బీఎస్పీ అభ్యర్దిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మరియు పాలేరు అసెంబ్లీ ఇంఛార్జి బి.ఉపేందర్, బీఎస్పీ బి.వి.ఎఫ్.పాలేరు అసెంబ్లీ కన్వీనర్ శ్రీకాంత్ స్వేరో బచ్చలకూరి,నేలకొండపల్లి మండల కన్వీనర్ వూటుకూరి రమేష్,సెక్టార్ అధ్యక్షులు బొడ్డు బాబురావు,పవన్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం కింద కేసు నమోదు...

- డీఎస్పీ రాఘవేంద్రరావు...



**పినపాక అక్టోబర్ 12 (విజయం న్యూస్):** పినపాక మండలం ఎదుళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లుగా మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు తెలియజేశారు. బుధవారం ఎడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో లో వివరాలు తెలియజేస్తూ పినపాక మండలం చింతల బయ్యారం గ్రామానికి చెందిన ఒక యువకుడు మైనర్ బాలికను ప్రేమ పేరుతో తీసుకొని వెళ్లి మోసం చేసిన సంఘటనలో కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లుగా తెలియజేశారు. సహకరించిన వారిపై సైతం కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. మైనర్ బాలికలను ప్రేమ పేరుతో మోసగించినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజగోపాల్, ఎస్సై సూరి పాల్గొన్నారు.

# చెన్నూరు సొసైటీ రైతులకు రుణాలు అందచేసిన అధ్యక్షులు పాలెపు రామారావు

**కల్లూరు అక్టోబర్ 12(విజయం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని చెన్నూరు సొసైటీ అధ్యక్షుడు పాలేపు రామా రావు అన్నారు.బుధవారం చెన్నూరు ప్రాథమి క వ్యవసాయ సహకార సొసైటీ పరిధిలోని 164 మంది రైతులకు మంజూరైన రూ.62.70 లక్షల రూపాయల నగదును రైతులకు అంద



జేశారు.ఈ సందర్భంగా పాలేపు మాట్లాడు తూ...కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర రైతులకు రైతుబంధు,రైతుభీమా,24 గంటల ఉచిత విద్యుత్,విత్తనాలు, ఎరువుల ను అందించడం జరుగుతుందని అన్నారు. చెన్నూరు సొసైటీ పరిధిలో 2600 మంది సభ్యులతో సంవత్సరానికి రూ.10 కోట్ల టర్నో వర్ తో సొసైటీ రైతులకు అండగా ఉందని చెప్పారు.ఇప్పటికే రూ.25 వేల లోపు వ్యవసా య రుణాలు మాఫీ అయిన రైతులకు రూ. 1.2 లక్షల రూపాయల కూడా త్వరలోనే ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమం లో సొసైటీ సీఈఓ దేవరపల్లి మురళీ, రైతులు మోటమర్రి శ్రీను,శీలం ప్రసాద్ రెడ్డి,కోడిశాల సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గోళ్లపాడు ఛానల్‌ను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్:** గోళ్లపాడు ఛానల్ పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ 3వ టౌన్ పరిధిలో చేపడుతున్న గోళ్లపాడు ఛానల్ పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో



తనిఖీలు చేశారు. పంపింగ్ వెల్ రోడ్, రంగనాయకులు గుట్ట, సుందరయ్య నగర్‌లలో చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంపింగ్ వెల్ రోడ్, రంగనాయకులు గుట్ట, సుందరయ్య నగర్ పార్కు ముందు, వెనుక భాగాలలో, దాల్ మిల్ వద్ద ఐదు పట్టణ ప్రకృతి వనాలను అభివృద్ధి పర్చుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పిల్లల ఆట పరికరాలు, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌లు, రెండుచోట్ల ఫౌంటెన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పట్టణ క్రీడా ప్రాంగణాల్లో ఆయా ప్రాంతాల్లో యువత ఇష్టపడే ఆటల కోర్టులు ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో పార్కు ఒక్కో నమూనాలో స్వాగత తోరణాలు ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. మురుగునీరు మళ్లింపుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటుచేసి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కాల్వల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు రుద్రగాని శ్రీదేవి, ఎల్లంపల్లి వెంకట్రావు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఏఇ హుస్సేన్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, అధికారులు తదితరులు ఉన్నారు.

# గొర్రెల పంపిణి పథకాన్ని నగదు బదిలీ రూపేనా చేయండి

## ఎంపీ నామా నాగేశ్వరావుకి వినతి చేసిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

**ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం యాదవుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణి పథకాన్ని యాదవులకు,



లబ్ధిదారులకు నగదు బదిలీ రూపేనా మంజూరు చేయాలని, తద్వారా లబ్ధిదారుడు ఇష్టమైన గొర్రెలను కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని అఖిలభారత యాదవ మహాసభ నాయకులు కోరారు. బుధవారం అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో ఖమ్మం ఎంపీ టిఆర్ఎస్ పార్టీ లోక్ సభ పక్ష నేత నామా నాగేశ్వరరావుని హైదరాబాదులో వారి నివాసంలో అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా గొర్రెలు మేకల పెంపకం దారుల సహకార సంఘం చైర్మన్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్,యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. ఖమ్మం జిల్లా యాదవుల సమస్యలు వారి దృష్టికి తీసుకోవడం జరిగింది ప్రధాన సమస్య అయినటువంటి రెండో విడత గొర్రెల పంపిణీ ఖచ్చితంగా నగదు బదిలీ రూపేణా జరగాలని వారు ఎంపీని కోరడం జరిగింది ఈ విషయంపై వారు స్పందిస్తూ కచ్చితంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని వారికి గౌరవ ఎంపి నామా నాగేశ్వరరావు హామీ ఇవ్వడం జరిగింది.

# క్రీడలు మానసిక,శారీరక ధృడత్వం : ఎమ్మెల్యే మెచ్చా

- వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం
- ఎమ్.ఎల్.ఎ మెచ్చాకి ఘన స్వాగతం పలికిన స్థానిక యువత

**దమ్మపేట/ అశ్వారావుపేట అక్టోబరు 9( విజయం న్యూస్):** క్రీడలు మానసిక,శారీరక ద్రుడత్వానికి సోపానం అన్నారు ఎమ్.ఎల్.ఎ మెచ్చా నాగేశ్వరరావు. దమ్మపేటమండలం లచ్చాపురంగ్రామం,లో అంబేద్కర్ యూత్ అధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో అతిధిగా పాల్గని ప్రసంగించారు.,యువత క్రీడలలొ ఎక్కువుగా పాల్గొనాలని కోరారు.విజయం సాధించిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఓడిపోయిన వారు ఎలాంటి దిగులు చెందవద్దని మళ్ళీ తిరిగి గెలవడం కోసం ప్రయత్నం చేయాలని ఆటల్లోగెలుపు ఓటములు సహజం అని పేర్కొన్నారు. అనంతరం పోటీలలొ మొదటి బహుమతినీ వంశీ టీం కు,రెండు బహుమతి సాధించిన తీరువీధుల వాసు టీం,మూడోవ బహుమతి సాధించిన గద్దల శ్రీను టీం, నాలగోవ బహుమతి సాధించిన గద్దలు సాయి తేజాలకు అలాగే ఉత్తమ ప్రతిభను కనపరిచిన వారికి బహుమతులు మరియు ట్రోఫీలను స్థానిక నాయకులతో కలిసి అందజేసారు.క్రీడలకు తన ప్రోద్బలం ఉంటుందని హమి నిచ్చారు.ముందుగా స్థానిక యువత ఎమ్.ఎల్.ఎ.కు ఘన స్వాగతం పలికారు.కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళి అర్పించి కార్యక్రమం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ,మండల పార్టీ అధ్య క్షులు దోడ్డాకుల రాజేశ్వరరావు ,ఎంపీపీ సోయం ప్రసాద్ ,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, జారే ఆదినారాయణ ,ఎంపిటిసి నాయుడు శ్రీను, అంకత ఉమా మహేశ్వరరావు ,జలగం వాసు ,కోటేశ్వరరావు ,సర్పంచ్ తోట రాజు, దమ్మపేట ఉప సర్పంచ్ దారా యుగంధర్ ,డాక్టర్ రమేష్ , రాయల పుల్లారావు ,రావూరి వీరయ్య ,తోట కన్నారావు ,వినోద్ ,దన్ రాజ్ ,రాయల మంగయ్య ,అబ్దుల్ జిన్నా , పండూరి విర బాబు ,ప్రసాద్ ,ప్రకాష్,జెట్టి ,సర్దార్, పాల్గొన్నారు.

# పోడు భూముల సర్వే ప్రాంతాల్ని పరిశీలించిన జడ్పిటిసి పోశం



**మణుగూరు అక్టోబర్ 12 (విజయం న్యూస్):** మణుగూరు మండలం లోని పోడు భూముల సర్వే చేస్తున్న సమితి సింగారం పగిడేరు ప్రాంతాల్ని మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు మరియు మణుగూరు మండల అభివృద్ధి అధికారి కోట వీరబాబు సంయుక్తంగా సందర్శించారు ఈ సందర్భంగా పోడు సాగుదారులతో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోడు భూముల సర్వే కార్యక్రమాన్ని ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని వారు కోరినారు పోడు భూములకు పట్టాల మంజూరు కొరకు ప్రత్యేక కృషి చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగా కాంతారావు కి పోడు సాగుదారులు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఫారెస్ట్ రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



## మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వితరణ..

**మణుగూరు అక్టోబర్ 12 (విజయం న్యూస్):** శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో టిఎస్ఆర్టిసి ఉద్యోగి గత రెండు సంవత్సరాలు గా సస్పెండ్ అయ్యి తిరిగి విధులకు చేరి ఉద్యోగం చేస్తున్న సందర్భంగా ఓ ప్రమాదంలో వాళ్ళ అన్నగారు మరణం ఆయనకు తీరని లోటు మనో వేదన తో బాధపడటం శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ వారు తెలుసుకొని ఆయనకు 25 కిలోల బియ్యం ఒక నెలకి సరిపడా నిత్యవసర సరుకులు శ్రీ మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం యందు బెంగళూరు బేకరీ దగ్గర అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కందుకూరి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు ఇండ్ల లక్ష్మను ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి ఉపేందర్, కోశాధికారి బెంగళూరు బేకరీ యజమాని, ధరణి జెన్, పాల్గొన్నారు.

## సైబర్ మోసగాళ్ల పట్ల జాగ్రత్త వహించాలి...

**మణుగూరు అక్టోబర్ 12 (విజయం న్యూస్):** ఆధునిక సమాజంలో అనేక రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తున్న తరుణంలో మోసగాళ్ళు, దొంగలు సైతం తమ విధానాన్ని మార్చి బ్యాంక్ ఎకౌంట్లో నుండి దొంగతనాలు చేస్తున్నారని వారి పట్ల జాగ్రత్త అవసరమని ప్రభుత్వం డిగ్రీ కళాశాల మణుగూరు నందు జరిగిన సైబర్




క్రైమ్ అవగాహన సెమినార్లో మణుగూరు ఎస్సై బి. పురుషోత్తం అన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ అధ్యక్షతన జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సై పురుషోత్తం మాట్లాడుతూ.. కొంత నిర్లక్ష్యం ప్రదర్శించినా బ్యాంక్ అకౌంటు ఖాళీ చేసే విధంగా నేరగాళ్లు తయారయ్యారని వారి పట్ల జాగ్రత్త అవసరమని అన్నారు. నేరాలకు పాల్పడే విధానాలను తెలుసుకొని వాటి పట్ల మనం జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా కోట్ల రూపాయల లో లాటరీలు, బహుమతుల రూపంలో ధనం వస్తుందని ఓటిపిలు చెప్పాలంటూ ఫోన్ చేసి ఓటిపి చెప్తే ఎకౌంట్ ఖాళీ చేస్తున్నారని దీని పట్ల జాగ్రత్త అవసరమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుకున్న మేధావులను సైతం చిన్ని ఆశ చూపి ధనాన్ని మొత్తాన్ని కొల్లగొడుతున్న సైబర్ క్రైమ్ ల మీద విద్యార్థులు అవగాహన కలిగి ఉండి సమాజంలో జరిగే నష్టాలను కొంతవరకు నిలువరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దీపావళి కానుకగా స్వీట్ బాక్సులు పంపిణీ చేయాలి

- **దీపావళి కానుకగా స్వీట్ బాక్స్‌లు పంపిణీ చేయాలి**
- **ఐఎఫ్ టి యు జిల్లా నాయకులు ఎండీ గౌస్ డిమాండ్**



**మణుగూరు రూరల్ అక్టోబర్ 12 (విజయం న్యూస్):** సింగరేణి సంస్థలో నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ వచ్చిన కార్మికులకు దీపావళి కానుకగా స్వీట్ బాక్స్ లు పంపిణీ చేయాలని ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎండీ గౌస్ డిమాండ్ చేశారు. బుధవారం మణుగూరు ఏరియాలోని పలువురు కార్మికులతో ఆయన మాట్లాడారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి అధిక ఉత్పత్తిని సాధించడంలో మణుగూరు ఏరియా కార్మికవర్గం ముందంజలో ఉంటుందని ఆయన తెలిపారు. ఇందులో కాంట్రాక్ట్ కార్మికుల పాత్ర కీలకమైందని వాళ్లు లేనిదే సింగరేణికి మనుగడ లేదన్నారు. కావున దీపావళి పండుగను పురస్కరించుకుని కానుకగా పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా స్వీట్ బాక్స్ లను పంపిణీ చేయాలని కోరారు.

# మాకొద్దు.. మాకొద్దు... బెల్ట్ షాప్ మాకొద్దు

- **అక్రమ మద్యాన్ని అరికట్టాలని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా**
- **బెల్ట్ షాప్‌లను కట్టడి చేయండి**
- **అధికారులు మేలుకోవాలి అంటూ నినాదాలు చేశారు**

**బూర్గంపహాడ్, అక్టోబర్ 12(విజయం న్యూస్):** బూర్గంపహాడ్ మండలం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అక్రమ మద్యం నిషేధం చేయాలనీ



యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేసారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత కొద్దికాలంగా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో గల మద్యం దుకాణాల యజమానులు విచ్చలవిడిగా ప్రోత్సహిస్తున్నారు దీనివలన 24 గంటలు ఎక్కడపడితే అక్కడ గుడి బడి నేషనల్ హైవే లు అనే తేడా లేకుండా మద్య అందుబాటులో ఉండటం వలన యువకులు మద్యానికి బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు ముఖ్యంగా అర్ధరాత్రి మహిళా ప్రయాణికులు బయటకు రావాలన్నా, విద్యార్థులు పాఠశాలలకు




వెళ్లాలన్నా భయభ్రాంతులకు గురి అవుతున్నారని ఎన్. హెచ్ రోడ్డు పక్కన మద్యం విక్రయించడం వలన లారీ డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు మద్యం సేవించి అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్నారని అన్నారు,. మహిళలు మాట్లాడుతు పారిశ్రామిక ప్రాంతం కావడం వలన కార్మికుల ఎటిఎం తీసుకుని మరి మధ్యాహ్న ఇస్తున్నారు తద్వారా కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందని మహిళలు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

ఇట్టి విషయాన్ని సంబంధిత ఎక్సైజ్ ఎస్ఐ, ఎక్సైజ్ సీఐ, ఎక్సైజ్ కమిషనర్ కి సమాచారం అందించిన తగిన ఫలితం లేదని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సారపాక లోని మద్యం దుకాణాల వద్ద తమ నిరసన తెలియజేయడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ దేవి, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాదె విజయ్ కుమార్ రెడ్డి, డిస్ట్రిక్ట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రహీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నాఫెడ్ మరియు మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో పెసలు కొనుగోలు

- **కేంద్రాన్ని ప్రారంభించిన వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్**

**వైరా అక్టోబర్ 12 (విజయం న్యూస్):** వైరా వ్యవసాయం మార్కెట్ యార్డు నందు నాఫెడ్ మరియు మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో రైతుల పండించిన పెసలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ వారితోపాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే



కొండబాల కోటేశ్వరరావు అలాగే రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రైతు పక్షపాతి అయిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో రైతు పండించిన ప్రతి పంటను, ప్రతి గింజలు మద్దతు ధరకు కొంటామని అలాగే రైతులకు మేలు కలిగే విధంగా ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ప్రతి ఒక్క రైతు కూడా ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి విధి విధానాలను అనుసరించి మీ యొక్క పంటను



మార్కెట్కు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వైరా మున్సిపల్ చైర్మన్ సూతకానీ జైపాల్, వైరా మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు ఎంపీపీ వేల్పుల పావని జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు జడ్పీ కోఆప్షన్ షేక్ లాల్ మహమ్మద్ రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు జిల్లా రైతు సంఘం సభ్యులు మచ్చా నరసింహారావు జిల్లా నాయకులు రాయల పుల్లయ్య మచ్చా బుజ్జి మాజీ మార్కెట్ చైర్మన్ జిల్లా నాయకులు గుమ్మా రోశయ్య కొనిజర్ల మండల నాయకులు గడ్డపనేని రామారావు పొట్లపల్లి జీడయ్య కే రావు వైరా పట్టణ నాయకులు ఎదునూరి శ్రీను ,పనిత సైదులు మరికంటి శివ మోదుగు లక్ష్మయ్య లక్ష్మీపురం దేవస్థానం చైర్మన్ మోరంపూడి బాబు రెబ్బవరం సర్పంచి రామారావు లక్ష్మయ్య ఏసోబు రామారావు ముత్తయ్య వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి రైతులు, వ్యవసాయ మార్కెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి వజ్రాయుధం సమాచార హక్కు చట్టం

- **కొత్తగూడెం బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు అనుబ్రోలు రాంప్రసాదరావు**
- **సమాచార హక్కు చట్టం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 12 (విజయం న్యూస్):** దేశవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం ఆమలులోకి వచ్చిన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బస్టాండ్ సెంటర్ లోగల సంఘ కార్యాలయంలో జిల్లా సమాచార రక్షణ చట్ట సభ్యులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొత్తగూడెం బారసోసియేషన్ అధ్యక్షులు అనుబ్రోలు రాంప్రసాదరావు మొదట కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము అధికారులు వివిధ సంస్థలు పారదర్శకత జవాబుదారీతనాన్ని పెంపొందించుటకు సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహనతో ఉండి సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలు సైతం సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రభుత్వ అధికారులలో జవాబుదారీతనం పెరిగి పాలనలో పారదర్శకత సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార రక్షణ చట్టం జిల్లా అధ్యక్షులు సతీష్ గుండపునేని, ఉపాధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, మహిళా కన్వీనర్ పూనం పద్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాగం రమేష్, ఆనంద్, అక్బర్, శాంతి వాసబోయిన శాంతి సుమలత యాదగిరి, గుణ సురేష్,



కరుణాకర్ కనక లక్ష్మి, లక్ష్మీనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## యుఎన్ఐసిఈఎఫ్ ఆధ్వర్యంలో బాలసభ

**అశ్వాపురం, అక్టోబర్ 12, (విజయం న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్ ఎమర్జెన్సీ ఫండ్ వారి ప్రాజెక్ట్ లో భాగంగా బుధవారం 2 వ బాలసభ ను నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బానోత్ శారద, ఉప సర్పంచ్ భూక్య చందులాల్ , ఇర్మా పరిశీలకులు రోశ్నీ యాదవ్, ఈశ్వర్, ఎంపీవో బి. శ్రీనివాస్ , ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మణికంఠ రెడ్డి, హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఐసిడిఎస్ అంగనవాడి సూపర్వైజర్ ధనలక్ష్మి, వార్డ్ సభ్యులు గాదె కేశవ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ ల హెడ్ మాస్టర్స్, కరెస్పాండంట్ లు, హైస్కూల్ టీచర్స్,అంగన్వాడీ టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి విరాళం...

**తల్లాడ అక్టోబర్ 12 విజయం న్యూస్:** మండల పరిధిలోని కుర్నవల్లిలో రామాలయ నిర్మాణానికి అన్నం సత్యనారాయణ రెడ్డి బుధవారం 150000 వేల రూపాయలు విరాళంగా అందజేశారు, పురాతన రామాలయాన్ని పునర్నిర్మించేందుకు పనులు



ప్రారంభించారు గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి 150000 రూపాయలు అందజేసి తన భక్తిని చాటుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కర్నాటి వెంకట కోటి సత్యనారాయణ రెడ్డి, ఐలూరు శ్రీనివాస రెడ్డి, అన్నం కోటారెడ్డి, శాకం రెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

### మద్దిశెట్టికి బెస్ట్ సోషల్ వర్కర్

## అవార్డ్‌తో ఘన సన్మానం

**సత్తుపల్లి: అక్టోబర్12 (విజయం న్యూస్):** నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో మీడియా ప్లస్ ఆడిటోరియంలో జరిగిన సదస్సులో భారతీ య సర్వ సమాజ్ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామేలు కి బెస్ట్ సోషల్ వర్కర్ గా అవార్డ్ ఇవ్వడం జరిగింది. ఈ అవార్డ్ ఉస్మానియా




యూనివర్సిటీ ప్రొఫెసర్ లు,వివిధ కులసంఘాల నాయకులు చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం, మహబూబా బాద్ జిల్లా నుండి మండల అధ్యక్షులు,మహిళ మండలి అధ్యక్షురాలు,ఏపీ నుండి ఉన్నం జ్ఞానసుందరి,చలమాల హైమవతి,తదిత రులు పాల్గొన్నారు.

## నూతన రాజ్యసభ సభ్యులకు ఘన స్వాగతం పలకాలి : ఎమ్మెల్యే సండ్ర

### 17న తల్లాడలో అభినందన సభ

**తల్లాడ అక్టోబర్ 12 విజయం న్యూస్:** తల్లాడ పట్టణం సొసైటీ కార్యాలయంలో జరిగిన టిఆర్ఎస్ మండల కమిటి సమావేశంలో మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మన జిల్లాకు



చెందిన రాజ్యసభ సభ్యులు ఈ నెల 17వ తారీకు సత్తుపల్లి నియోజక వర్గంకు విచ్చేయు చున్న సందర్భంగా మొదట తల్లాడలో రాజ్యసభ సభ్యులు, బండి పార్ధ సారధి రెడ్డి,వద్దిరాజు రవిచంద్ర లు రాజ్య సభ్యులుగా ఎన్నిక అయ్యాక మొట్ట మొదటి సారిగా వారికి తల్లాడ మండలం నుంచి 10,000 ల మంది కార్యకర్తలతో మండలం నుంచి వేలది మంది భారీ మోటార్ సైకిల్ ర్యాలీ తో అపూర్వ గణ స్వాగతం పలకాలి అని కార్యకర్తలకు పిలుపుఇచ్చారు. భారీ బహిరంగ సభ తల్లాడలో బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు. తధానంతరం సత్తుపల్లిలో భారీ సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంకు ఐదు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అందరూ వీరికి స్వాగతం పలికి, సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు. తల్లాడ పట్టణానికి చెందిన తుపాకుల రాఘవ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. టి. ఆర్. యస్ పార్టీ లో రాఘువ కు పార్టీ సభత్వం ఉన్నందున రఘువ భార్య పద్మ కు టి. ఆర్. యస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ క్రింద మంజూరు అయిన 2,00,000ల రూపా యల చెక్కును ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందించారు. రాఘవ కుటుంబనికి అండగా ఉంటానని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మున్సి పాల్ మంత్రి కె. టి. ఆర్ ప్రవేశ పెట్టిన టి. ఆర్. యస్ పార్టీ కార్యకర్తలకు అండగా, ఇన్సూరెన్స్ పథకం, పార్టీ సభత్వం ఉండి,అనుకోకుండా ఏదేనా ప్రమాదశాత్తు జరిగినప్పుడు ఆ కుటుంబం ఇబ్బందులు పడకుడనే గొప్ప



సంకల్పం తో కె.టి. ఆర్ ప్రవేశ పెట్టిన ఇన్సూరెన్స్ పథకం క్రింద మంజూరు అయిన చెక్కును ఇవ్వడం జరిగింది. పార్టీ కార్యకర్తలను కంటి కి రెప్పలా చూసుకోవాలిసిన బాధ్యత మనందరి మీద ఉంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ. శ్రీనివాస రావు,జడ్పీటీసీ ప్రమీల, టి. ఆర్. యస్ మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్ర రాజు, సర్పంచులు తూము. శ్రీనివాసరావు, జొన్నలగడ్డ కిరణ్ బాబు,ఓబుళ సీతారామి రెడ్డి,వరపర్ల ఉమ ఉదయ్, సొసైటీ డైరెక్టర్స్ దగ్గుల రాజశేఖర్ రెడ్డి,నీలాద్రి ఆలయ డైరెక్టర్ పెరిక నాగేశ్వరావు, టి. ఆర్. యస్ ఉద్యమ నాయకులు మోదుగు ఆశీర్వాదం, రైతు స. సమితి పట్టణ అధ్యక్షుడు గుండ్ల నాగయ్య, వార్డు మెంబెర్ రఘు,గ్రామ నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,గ్రామ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలి

- **సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బూర్గంపాడు ఎమ్మార్వో ఆఫీస్‌లో వినతి పత్రం అందజేత**

**బూర్గంపహాడ్, అక్టోబర్ 12(విజయం న్యూస్):** అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకుడు జక్కుల రాంబాబు మాట్లాడుతూ గోదావరి ముంపు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భూర్గంపాడు మండల కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. గోదావరి ముంపు ప్రాంత ప్రజలు గత 58 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారని వారి సమస్యలను పరిష్కరించడం లేదని వారేమీ గొంతెమ్మ కోరికలు కోరడం లేదని వారు ఉంటానికి జానడు స్థలం అడుగుతున్నారని ఆ సమస్యను పరిష్కరించ కుండా అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి నిరాహార దీక్ష చేస్తున్న గోదావరి ముంపు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎక్కడో ఒక్కడా వారికి స్థలాలు చూపించాలని ఇల్లు లేని పేదవారికి ఇల్లు కట్టించి ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా కోరుతున్నాం. ఇల్లు లేని



పేదవారు వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ ఎన్నో రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారని వారి పిల్లలను చూసైనా ఈ ప్రభుత్వాలకు జాలి కలగాలని తక్షణమే వీరి సమస్యలను పరిష్కరిస్తారని మేము ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు వైయస్ రెడ్డి, యువ నాయకులు రామకృష్ణ,పాషా,రఫీ, ముంపు ప్రాంత ప్రజలు లక్ష్మి, జ్యోతి, ముంతాజ్,రమదేవి, లక్ష్మణ్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధూళిపాళ్ల స్వరాజ్యం దశదిశకర్మకు హాజరై వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ గౌరవ కొండ బాల కోటేశ్వరరావు

**వైరా అక్టోబర్ 12 ( విజయం న్యూస్):** వైరా పట్టణంలో 13వ వార్డులో నివాసం ఉంటున్న సీనియర్ నాయకులు ధూళిపాళ్ల నాగేశ్వరావు తల్లి స్వరాజ్యం ఇటీవల అకాల మరణం చెందిన విషయం మనందరికీ తెలుసు ఈ సందర్భంగా ఈ రోజు కమ్మవారి కల్యాణ మండపంలో వారి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన దశాదిశకర్మకు వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు తో కలిసి హాజరై వారి ఫోటోకి పూలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు ఓదార్పు కలగాలని ఆ దేవుని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మునిసిపల్ చైర్మన్ సూతకానీ జైపాల్ వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు జిల్లా దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణ అర్జున్ రావు,మార్కెట్ చైర్మన్ బీడీకే



రత్నం ఎంపీపీ వేల్పులు పావని జడ్పిటిసి నంబూరి కనకదుర్గ జడ్పీ కోఆప్షన్ షేక్ లాల్ మహమ్మద్ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు మండల అధ్యక్షులు బాణాలు వెంకటేశ్వరరావు,జిల్లా నాయకులు గుమ్మ రోశయ్య ,మచ్చ బుజ్జి ,రాయల పుల్లయ్య జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మచ్చ నర్సింహారావు కొనిజర్ల మండల నాయకులు కనగంటి రావు, ఇతరులు పాల్గొన్నారు.



# శ్రీకాంత్ కుటుంబానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

- ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ శ్రీకాంత్ కుటుంబానికి 15 లక్షల కరోనా ఎక్స్‌గ్రేషియా చెల్లింపునకు చర్యలు చేపట్టాలి.
- ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్‌కి వినతి పత్రం అందజేసిన బొల్లెం నాగమణి.

**మణుగూరు అక్టోబర్ 12( విజయం న్యూస్):** కరోనాతో మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు 15 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోల్ ఇండియా ఒప్పందంలో భాగంగా కేంద్ర కార్మిక శాఖ సమక్షంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాలతో సింగరేణి యాజమాన్యం ఇటీవల చేసుకున్న ఒప్పందం ప్రకారం మణుగూరు ఏరియా సింగరేణి సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తూ కరోనా తో మృతి చెందిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ బొల్లెం శ్రీకాంత్ (ఎస్టి కోయ)కుటుంబానికి ఎక్స్ గ్రే షియా చెల్లించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శ్రీకాంత్ సతీమణి నాగమణి ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దిన్‌కి దరఖాస్తు అందజేశారు.

ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నాసర్ పాషా మాట్లాడుతూ శ్రీకాంత్ కు భార్య ఇద్దరు చిన్న పిల్లలని ఆయన మృతితో కుటుంబం దిక్కులేని వారయ్యారని ఎక్స్ గ్రేషియా చెల్లింపు తో ఆర్థికంగా ఆ కుటుంబానికి ఎంతో కొంత ఉపయోగం ఉంటుందని యాజమాన్యం సత్వర చెల్లింపునకు చర్యలు చేపట్టాలని నాగమణికి ఉపాధి కల్పించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బొల్లెం నాగమణి, గుర్తింపు సంఘం నాయకులు జయరాజు, ఏరియా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ సూపర్వైజర్లు రామ్ అవతార్, డి సుధాకర్ ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ లు శ్రీకాంత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# ఇరుకు వంతెనలతో ఇక్కట్లు

**ఏన్కూరు, అక్టోబర్ 12(విజయం న్యూస్):** ఏన్కూరు మండలం రాయమాదారం గ్రామ సమీపంలోని సాగర్ కాల్వపై ఉన్న ఇరుకు వంతెనలతో గ్రామస్తులు, రైతులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఇరుకు వంతెనకు ఒకవైపు సాగర కాలువ, మరొకవైపు లోయ ఉన్నాయి. దీంతో దీనిపై వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ఇక రాత్రి వేళల్లో ఈ ఇరుకు వంతెనపై ప్రయాణించే అవకాశాలు లేవు. రైతులు పొలాలకు ట్రాక్టర్లపై గాని, ఎడ్ల బండిపై గాని వెళ్లాలంటే చుట్టూ 5 కిలోమీటర్లు దూరం నుంచి తిరిగి వెళ్లాల్సి వస్తున్నది. దీంతో రైతుల ఇబ్బందులు వర్ణనాతీతం. ఈ సమస్యను గ్రామస్తులు పలుమార్లు అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ నేటికీ ఈ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. ఇప్పటికైనా గ్రామస్తుల, రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సాగర కాలువపై పెద్దవంతెనలను నిర్మించాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

# ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కుక్క అంజారావు

**కల్లూరు అక్టోబర్ 12 (విజయం న్యూస్):** కల్లూరు మండలం రఘునాథ బంజర గ్రామంలోని పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కుక్క అంజారావు ప్రారంభించారు.ఈ పశువైద్య శిబిరంలో 38 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స,9 పశువులకు జనరల్ చికిత్స,38 దూడలకు నట్టల నివారణ మందు తాగించ డం జరిగింది అని డాక్టర్ కే మమత తెలిపారు.ఆమే మాట్లాడుతూ మండలంలోని ఎక్కడైనా తెల్ల పశువులకు ఒంటిమీద దద్దుర్లు వచ్చినట్లయితే దగ్గర్లో ఉన్న పశువైద్య సిబ్బందికి గాని, గోపాల్ మిత్రులకు గాని తెలియచేయాలని సూచించారు.లంపి స్కిన్‌అనే వ్యాధి నివారణగా గాను మండల పరిధిలోని అన్ని గ్రామాలో ఉన్న తెల్లపశువు లకు పశువైద్య సిబ్బంది గోపాలమిత్రులు టీకాలు వేయడం జరుగుతుంది రైతులు గమనించగలరు అని సూచించారు.ఈ కార్యక్రమంలోని పశు వైద్య సిబ్బంది రాధాకృష్ణ,రమేష్, గోపాలమిత్ర



సూపర్వైజర్ టి.వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ ,వెంకటేశ్వర్లు,బర్రె విజయకుమార్, అప్పారావు, వెంకటేశ్వర్లు, కృష్ణ ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.